స్కిల్ యూనివర్సిటీ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

కందుకూరు, జూన్ 20 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ స్కిల్ యూనివర్సిటీ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని స్కిల్ యూనివర్సిటీ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక అన్నారు. మండల పరిధిలోని బేగరికంచ సమీపంలో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిసెంబర్ నాటికి మొదటి ప్రాధాన్యత నిర్మిస్తున్న కళాశాల భవనం, బాలుర, బాలికల వసతి గృహాలు, వైస్ ఛాన్సలర్ భవనం సకాలంలో నిర్మించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో జోనల్ అధికారి ప్రశాంత్ కుమార్, తహసీల్దార్ గోపాల్ పాల్గొన్నారు.

చంచల్‌గూడ జైలు పెట్రోల్ బంక్‌కు ఉత్తమ అవార్డు

మాదన్నపేట, జూన్ 20: ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బేగంపేటలో జరిగిన అవార్డుల కార్యక్రమంలో హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్‌లోని పెట్రోల్ అమ్మకాలలో మొదటి స్థానంలో ఉత్తమ పెట్రోల్ బంక్ అవార్డు జైళ్ల శాఖకు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేంద్ర కారాగారం చంచల్‌గూడ, హైదరాబాద్ పెట్రోల్ బంకుకు లభించింది. 2024-2025సంవత్సరంలో రూ.75 కోట్ల విలువ గల 69 లక్షల లీటర్ల పెట్రోల్ అమ్మకాలతో మరోసారి ఉత్తమ అవార్డు సొంతం చేసుకుంది. ఈ అవార్డును శుక్రవారం డివిజనల్ సేల్స్ జనరల్ మేనేజర్ సుబ్రతో రాయ్ చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ శివ కుమార్ గౌడ్‌కు అవార్డు అందజేశారు. కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధికారులు, జైలు జైలర్ దేవి సింగ్, వార్డర్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నీట్ ఫలితాలలో 'అపోలో మెడికల్ అకాడమీ' ప్రభంజనం

విజయకేతనం చూపిస్తున్న విద్యార్థులు

ఆర్కే పురం, జూన్ 20: దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలలో దిల్‌సుఖ్‌నగర్ అపోలో మెడికల్ అకాడమీ ప్రభంజనం సృష్టించి అత్యుత్తమ ర్యాంకులు సాధించిందని అపోలో మెడికల్ అకాడమీ చైర్మన్ పోసిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను అకాడమీలో ఘనంగా అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తమ అకాడమీ నుండి 600 మంది విద్యార్థులు నీట్ రాయగా 412 విద్యార్థులు మెడికల్ సీట్లతో పాటు, 720 మార్కుల గాను 658 మార్కులు సాధించినట్లు తెలిపారు. విద్యా విధానంలో మార్పులకు అనుగుణంగా అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో బోధించడం వల్లనే అత్యుత్తమ ఫలితాలు రాబట్ట గలిగామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అల్వాల మధుసూదన్, అధ్యాపకులు శ్రీధర్, గోవర్ధన్ రెడ్డి, కేవీఆర్, రాజు, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

సహారా కాలనీలో బీటీ రోడ్ల పరిశీలనకు వచ్చిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని సన్మానిస్తున్న కాలనీ అధ్యక్షుడు సయ్యద్ జానీ, తదితరులు

ప్రగతి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆదర్శ సీనియర్ సిటిజన్స్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

దశలవారీగా సహారా కాలనీలో బీటీ రోడ్ల ఏర్పాటు

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

మన్సూరాబాద్, జూన్ 20: సహారా స్టేట్స్ కాలనీలో దశలవారీగా బీటీ రోడ్ల నిర్మాణాలను చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగింప చేస్తున్నట్లు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ సహారా స్టేట్స్ కాలనీ బహార్ సముదాయాలలో రూ. 61.50 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బీటీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. బీటీ రోడ్ల ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని సహారా మెయింటినెన్స్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ జానీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో జీహెచ్ఎంసీ సహారా కాలనీలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉండేది కాదని తెలిపారు. ఈ విషయంపై జీహెచ్ఎంసీ అధికారులను ఒప్పించి సహారా కాలనీలో గతంలో మొదటి విడతగా ప్రధాన రోడ్లను వేయించడం జరిగిందని తెలిపారు. కాలనీవాసులకు ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు అంతర్గత రోడ్లను వేయిస్తున్నామని, దశలవారీగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. రాబోయే సంవత్సరకాలం లోపు కాలనీలోని ప్రతి వీధికి బీటీ రోడ్లను వేయిస్తామని తెలిపారు. కాలనీలోని హుడా పార్కు అభివృద్ధికి త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు. కాలనీలో కుక్కల బెడదతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇంట్లోని మిగులు ఆహార పదార్థాలను రోడ్లపై వేయడం వల్ల కుక్కల బెడద ఎక్కువ అవుతుందని తెలిపారు. ప్రజలు మిగులు ఆహార పదార్థాలను రోడ్లపై వేయకుండా నియంత్రించుకున్నట్లయితే కొంత కుక్కల బెడద తప్పుతుందని తెలిపారు. ఎనిమల్ కేర్ సెంటర్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ నిర్వహణ పై సంబంధిత అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాలనీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, కోశాధికారి శేఖరయ్యా, సంయుక్త కార్యదర్శి మంజుల, మాజీ అధ్యక్షుడు కరణం శ్రీకాంత్, కాలనీ వాసులు మేకల వెంకట్ రెడ్డి, సీనయ్య, నరసింహ గౌడ్, వెంకటేశ్వర్లు, బీవీ పంతులు, రాపోలు విశ్వనాథ్, నాయకులు పోచబోయిన జగదీష్ యాదవ్, జక్కిడి రఘువీర్ రెడ్డి, టంగుటూరి నాగరాజు, రాకేష్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, భాస్కర్ యాదవ్, చంద్రా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులను పరిశీలించిన ఎంపీ ఈటల

సహారా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బీటీ రోడ్డు పనులను మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, నాయకులు నాంపల్లి రామేశ్వర్, మొరిశెట్టి సంతోష్ కుమార్, పాతూరి శ్రీధర్ గౌడ్, రాఘవేందర్, సహారా స్టేట్స్ కాలనీ సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ సమాజానికి దిక్సూచి లాంటివారు

మన్సూరాబాద్, జూన్ 20: సీనియర్ సిటిజన్స్ సమాజానికి దిక్సూచి లాంటి వారని, వారి సేవలను ప్రతిరంగంలోనూ వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి ప్రగతినగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆదర్శ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అదనపు అంతస్తు భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. అదనపు అంతస్తు నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యేను ఆదర్శ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. మహిళల సౌకర్యార్థం నిర్మించిన అదనపు అంతస్తుకు లిఫ్ట్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేను అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల కోసం లిఫ్ట్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోచబోయిన జగదీష్ యాదవ్, జక్కిడి రఘువీర్ రెడ్డి, సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి బ్రహ్మా రెడ్డి, గౌరవ అధ్యక్షుడు రామ్ రెడ్డి, సలహాదారుడు సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హాజరైన ఎంపీ

ప్రగతి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆదర్శ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్స్ భవనంలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, నాయకులు కొత్త రవీందర్ గౌడ్, నాంపల్లి రామేశ్వర్, హరీష్ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సమస్యలు వివరిస్తున్న గుంటి జంగయ్య కాలనీవాసులు, చింతల రవికుమార్ తదితరులు

గుంటి జంగయ్య కాలనీ డ్రైనేజీని ఆధునీకరిస్తాం

వనస్థలిపురం, జూన్ 20 : వనస్థలిపురం డివిజన్ గుంటి జంగయ్య కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. కాలనీవాసులు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యేను కలిశారు. కాలనీలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రధానంగా విజయ దుర్గాంబిక ఆలయం వద్ద డ్రైనేజీ దెబ్బతిని ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గుంటి జంగయ్య కాలనీ బస్తీ అభివృద్ధికి ఎంతో కృషి చేశామన్నారు. డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించేందుకు కృషి చేస్తామన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రతిపాదనలు తయారు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు అశోక్, యంజాల సుధాకర్, రమావత్ రవినాయక్, బాల కృష్ణ, గోపి నాయక్, హనుమంతు, శోభమ్మ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌సీఐ ప్రధాన రహదారిలో చెత్త తొలగింపు

ఆర్‌సీఐ రోడ్‌లో పేరుకుపోయిన చెత్తను జేసీబీల సాయంతో ఎత్తుతున్న బడంగ్ పేట్ మున్సిపల్ సిబ్బంది

బడంగ్ పేట్, జూన్ 20 : 'వంద రోజుల ప్రణాళిక ఆర్భాటాల కోసమేనా.. ఎక్కడి సమస్యలు అక్కడే ప్రధాన రహదారులపై పేరుకుపోయిన చెత్త' అనే కథనం శుక్రవారం 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. బడంగ్ పేట్ కమిషనర్ సరస్వతి ఆదేశాల మేరకు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వంకాయల యాదగిరి సిబ్బందితో జేసీబీల ద్వారా చెత్తను లారీలల్లో వేయించి ఇతర ప్రాంతాలకు తరలించారు. మీర్ పేట్, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సరిహద్దులో ఉన్న ఆర్‌సీఐ రోడ్డుపై ఉన్న చెత్తను ఎట్టకేలకు అధికారులు తొలగించారు. ఆర్‌సీఐ రోడ్డు అనేది కొంత భాగం జీహెచ్ఎంసీ పరిధిలోకి వస్తుందని మున్సిపల్ అధికారులు పేర్కొంటున్నారు. ఆర్‌సీఐ రోడ్డును ఆర్‌సీఐ ఆధ్వర్యంలోనే నిర్వహణ ఉంటుందన్నారు. ఆర్‌సీఐ వాళ్లు క్లీనింగ్ చేస్తున్నారు తప్ప చెత్త ఎత్తడం లేదని స్థానికులు చెప్పున్నారు. దీంతో చెత్త పేరుకుపోయింది. పై అధికారుల ఆదేశాల మేరకు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులే చెత్తను తొలగించారు. రోడ్లపై చెత్త వేసిన వారికి జరిమానా విధిస్తామని మున్సిపల్ అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రధాన రహదారులపై ఉన్న చెత్తను తొలగించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు సైతం ఇక నుంచి చెత్తను రోడ్లపై వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు. పారిశుధ్యం లోపించకుండా ఉండాలంటే మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు దృష్టి సారించాలని స్థానికులు పేర్కొంటున్నారు. పారిశుధ్యం లోపిస్తే వచ్చే సమస్యలను పరిగణంలోకి తీసుకొని అధికారులు చెత్త సమస్యలు ఎక్కువగా పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

కొత్తగూడలో అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి కృషి

కందుకూరు, జూన్ 20 : కొత్తగూడ గ్రామంలో అంగన్ వాడీ పక్కా భవనం నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు సూపర్‌వైజర్ ఇందిర తెలిపారు ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన పడవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈనెల 19న (గురువారం) 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'కొత్తగూడలో అంగన్వాడి సొంత భవనం ఏర్పాటు చేయాలి' అనే కథనానికి స్పందించిన సూపర్‌వైజర్ ఇందిర అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి, విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్‌వాడీ టీచర్ సరస్వతితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బీసీ కమ్యూనిటీ హాల్ రేకుల షెడ్డును పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ, విద్యార్థులకు అనుగుణంగా పక్కా భవనాన్ని నిర్మిస్తామని, అదేవిధంగా ఆటస్థలం ప్రహరీ నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు .ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. త్వరలో నిధులను మంజూరు చేయడానికి కృషి చేస్తానని వివరించారు. పక్కా భవనం నిర్మాణం చేపట్టినట్లయితే ఎలాంటి సమస్యలు ఉండవని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ తల్లోజు సరస్వతి, వివిధ గ్రామాల టీచర్లు పాల్గొన్నారు.



అంగన్ వాడీ కేంద్రంలో మాట్లాడుతున్న ఇందిర

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



ముచ్చర్లలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

కందుకూరు, జూన్ 20 : రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ డైరెక్టర్ సత్తినేని వెంకట్ రాంరెడ్డి, తెలిపారు. మండల పరిధి లోని ముచ్చర్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మాజీ సర్పంచ్ రామచంద్ర రెడ్డితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడుతూ, రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి సదస్సులు ఎంతో దోహద పడతాయన్నారు. భూభారతి చట్టం పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం అవుతాయని అధికారులు పేర్కొన్నారు .కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సురేందర్, ఆర్ ఐ శ్రీకాంత్, రాజశేఖర్ విజయ్, మాజీ ఎంపీటీసీ నరసింహ, రెవెన్యూ సిబ్బందితోపాటు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కే పు రం, జూన్ 20: శివాలయం, శ్రీనివాస కాలనీ, వెంకటరమణ కాలనీ, ఇంద్రానగర్, ఫణిగిరి కాలనీ, సాయి నగర్ కాలనీ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ దిగువ తెలిపిన ప్రాంతాలలో విద్యుత్ సరఫరాల అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్ శాఖ డీఈ అర్హత అలీ తెలిపారు. శివాలయం ఫీడర్ పరిధిలో శివాలయం దేవాలయం, ఐసీఐసీ బ్యాంక్, సాయి నగర్, గీత హాస్పిటల్ పరిసర ప్రాంతాలు. శ్రీనివాస కాలనీ ఫీడర్ పరిధిలో శ్రీనివాస కాలనీ, వెంకటేశ్వర కాలనీ పరిసర ప్రాంతాలు. వెంకటరమణ కాలనీ ఫీడర్ పరిధిలో శ్రీ వెంకటరమణ కాలనీ, మమతా నగర్ పరిసర ప్రాంతాలు. ఇంద్రానగర్ ఫీడర్ పరిధిలో ఇంద్రానగర్ పరిసర ప్రాంతాలు. ఫణిగిరి కాలనీ ఫీడర్ పరిధిలో బాబు కాంప్లెక్స్, తెలంగాణ చౌరస్తా, నరసింహ స్వామి టెంపుల్, మారుతి నగర్, ఎస్వీఎస్ కాలనీ పరిసర ప్రాంతాలు. సాయి నగర్ కాలనీ ఫీడర్ పరిధిలో సాయి కాలనీ ,ఆర్కే పురం, ఓల్డ్ హయత్ నగర్ పరిసర ప్రాంతాలు.

సైదాబాద్ పరిధిలో...

సైదాబాద్, జూన్ 20: విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆస్మాన్ ఘడ్ సబ్ డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు అస్మాన్ ఘడ్ డీఈ విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఆనంద్ బిస్కెట్ ఫ్యాక్టరీ, 11కేవీ సంతోష్ నగర్, 11కేవీ హనుమాన్ టెంపుల్ ఫీడర్ల పరిధిలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, 11కేవీ శివగంగ థియేటర్, 11కేవీ జడ్జెస్ కాలనీ, 11కేవీ గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్, 11కేవీ ఐఎస్ సదన్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని ప్రాంతాలతో పాటు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈగలు, దోమల నిర్మూలనకు

ప్రత్యేక ఫాగింగ్ స్పెషల్ డ్రైవ్

ఫాగింగ్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని అదనపు కమిషనర్ పంకజ, కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డిలతో కలిసి పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ వెంకన్న

మలక్ పేట, జూన్ 20: మలక్ పేట నియోజకవర్గంలో దోమల నివారణకు ప్రత్యేక ఫాగింగ్ స్పెషల్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు జోనల్ కమిషనర్ వెంకన్న తెలిపారు. మూసారాంబాగ్ డివిజన్‌లో పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఫాగింగ్ స్పెషల్ డ్రైవ్ (వీక్లీ వన్స్ ఫాగింగ్)ను అదన కమిషనర్ పంకజ, కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి ఎంటమాలజీ విభాగం అధికారులతో శుక్రవారం కలిసి ఆయన పలు కాలనీలో పర్యటిస్తూ ఫాగింగ్ చేయించారు. కృష్ణ తులసి నగర్ నుంచి ప్రారంభమైన స్పెషల్ డ్రైవ్ ఫాగింగ్ మూసారాంబాగ్ లోని పలు కాలనీల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో దోమలు, ఈగల వృద్ధి ఎక్కువగా ఉంటుందని, అపరిశుభ్ర పరిసరాలు అందుకు నెలవుగా మారుతాయని తెలిపారు. నియోజకవర్గంలో పారిశుధ్యం పై ప్రత్యేక ఫోకస్ పెట్టామని, చెత్త పేరుకు పోకుండా ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకుంటూనే, చెత్త డంపుల వద్ద, డంపర్ బిన్ ల వద్ద బ్లీచింగ్ పౌడర్ ను చల్లడం జరుగుతుందని, అదేవిధంగా దోమల, ఈగల లార్వా నిర్మూలనకు మురికినీటి గుంతలు, వరదనీటి కాలువలు, మురికినీటి కాలువల్లో రసాయనాలను పిచికారి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పాత మలక్‌పేట, మూసారాంబాగ్ డివిజన్లు మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్నందున దోమలు, ఈగల వ్యాప్తి ఎక్కువగా ఉంటుందన్నారు. అయినప్పటికీ జీహెచ్ఎంసీ ద్వారా దోమల లార్వా నిర్మూలనకు రసాయనాల పిచికారితోపాటు వారానికోసారి ఫాగింగ్‌ను చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఫాగింగ్ పై స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగిందని, అన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ చేస్తామని ఆయన తెలిపారు. కాలనీల్లో గాని, బస్తీల్లో గాని అపరిశుభ్ర పరిసరాలు నెలకొన్నా, చెత్తను తొలగించకపోయినా, మ్యాన్ హోల్ లు పొంగినా, పరిసరాలు అపరిశుభ్రంగా మారినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, పారిశుధ్య నిర్వహణలో కార్మికులకు ప్రజలు కూడా అన్ని విధాల సహకరించాలని ఆయన కోరారు.

డివిజన్‌కు ప్రత్యేకంగా ఫాగింగ్ మిషన్‌ను ఏర్పాటు చేయాలి: కార్పొరేటర్

వీక్లీ వన్స్ ఫాగింగ్ ను ప్రజలు స్వాగతించడం లేదని, ప్రతి డివిజన్‌కు ఇంతకు ముందులాగే ఫాగింగ్ మెషీన్ ఏర్పాటు చేయాలని, మూసీ పరివాహక ప్రాంతాలకు ఫాగింగ్ ఎక్కువగా అవసరమని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, మూసీ పరివాహక ప్రాంతానికి చేరువగా ఉన్న బస్తీల వద్ద మూసీకి రిటైనింగ్ వాల్ నిర్మించాలని ఆమె కోరారు. మూసీ నదిలో క్రమం తప్పకుండా జేసీబీతో క్లీనింగ్ చేయించాలని అన్నారు. అదేవిధంగా ఇంజనీరింగ్ విభాగం కాంట్రాక్టర్ ల పనితీరు తదితర అంశాలను ఈ సందర్భంగా జోనల్ కమిషనర్‌కు ఆమె వివరించారు. ఈ సందర్భంగా జోన్ కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ, స్మోక్ ఫాగ్గింగ్ కన్నా కూల్ ఫాగింగ్ చాలా ఉత్తమమని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పంకజ, సీనియర్ ఎంటమాలజిస్ట్ శ్రీనివాస్, ఎలక్ట్రికల్ ఈఈ రామారావు, ఎంటమాలజీ ఏఈ శివ, ఎలక్ట్రికల్ ఏఈ రాజు, లైన్ ఇన్‌స్పెక్టర్ దుర్గారావు, ఎంటోమాలజి స్టాఫ్ గుణప్ప, జగదీష్ , నరేష్, వంశీ, కాలనీ వాసులు ప్రవీణ్, సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ తీగల రంజిత్ రెడ్డికి పలువురి నివాళి

తీగల రంజిత్ రెడ్డికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి మహమూద్ అలీ, మహమ్మద్ ఆజం అలీ, తీగల అజిత్ రెడ్డి, తదితరులు

మలక్ పేట, జూన్ 20: బీఆర్ఎస్ నాయకుడు, మీర్‌పేట మాజీ ఎంపీటీసీ తీగల రంజిత్ రెడ్డికి పలువురు బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. నాగోల్ లోని పీబీఆర్ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన రంజిత్ రెడ్డి దశదినకర్మ వేడుకలకు మాజీ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ, బీఆర్ఎస్ గ్రేటర్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆజం అలీ, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, బీఆర్ఎస్ మలక్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జి తీగల అజిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, తీగల విక్రమ్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, తీగల విక్రం రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ముద్ర బోయిన శ్రీనివాసరావు, జీవీ సాగర్ రెడ్డి, విఠల్ రెడ్డి, తీగల సునరితారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ భూమేశ్వర్, మాజీ డైరెక్టర్ నూలి శ్రీధర్ రావు, మూసారాంబాగ్ డివిజన్ అధ్యక్షుడు చెల్లూరి రఘునందన్ రెడ్డి, గౌర శశిధర్ రావుతోపాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు హాజరై రంజిత్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు.

జూన్ 26 నుంచి జూలై 4 వరకు వారాహి దేవి నవరాత్రులు

ఆర్కే పురం, జూన్ 20: ఆర్కే పురంలోని కుర్తాళ సిద్ధేశ్వరి పీఠ విభాగం ప్రత్యంగిరా దేవాలయంలో జూన్ 26 నుంచి జూలై 4 వరకు వారాహి దేవి నవరాత్రులు జరుగుతాయని ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ తెలిపారు. నవరాత్రులకు సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం ఆలయంలో భక్తుల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవరాత్రులలో ప్రతిరోజు ఉదయం 6:30 కి విశేష 18 రకముల ద్రవ్యాలతో అభిషేకము, అర్చనలు, హోమములు, ఉదయం 10:30కు మహిళలచే కుంకుమార్చన, సాయంత్రం 6 గంటలకి పారాయణలు, అర్చనలు, రాత్రి 7:30 కు మహా నక్షత్ర హారతుల సేవ జరుగుతుందని తెలిపారు. పీఠాధిపతులు జగద్గురువులు సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి ఆశీస్సులతో, పీఠం ఉత్తరాధికారి దత్తతేశ్వరానంద భారతి స్వామి వారి సమక్షంలో జరుగు ఈ నవరాత్రుల కార్యక్రమాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. కార్యక్రమంలో విఠల్ శర్మ, మధుసూదన్‌రావు, సువర్ణలత, అరుణ, విజయలక్ష్మి, హేమ, వెంకట రమణ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

బడంగ్ పేట్, జూన్ 20: మహేశ్వరం మండలంలోని తుమ్మలూరులో ఆవేర్ మాధవ్ జి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ జాఫర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. 135 మందికి వైద్యం చేశారు. కార్పొరేట్ ఆస్పత్రులకు పోయి వైద్యం చేయించుకోలేని వారికి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో దోహదపడతాయన్నారు. పేద ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను బాగా సద్వినియోగం చేసుకోవాలన్నార